విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి: 1, సంచిక: 139 | volume::1, Issue:139 | బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## విద్యా రంగం అభివృద్ధికి కేంద్ర సహకారం కోరిన సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,** విద్యా రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కేంద్రం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో పార్లమెంట్‌లోని కేంద్ర మంత్రి ఛాంబర్‌లో ఆమెతో సమావేశమైన సీఎం, తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికలను వివరించారు. విద్యపై పెట్టుబడి పెట్టడం మానవ వనరుల అభివృద్ధికి కీలకమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.నితెలంగాణ వ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రాధాన్యతను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒకే క్యాంపస్‌లో సమగ్ర విద్య అందించేలా ఈ పాఠశాలలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఒక్కో స్కూల్‌లో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉండగా, మొత్తం 105 స్కూళ్ల ద్వారా సుమారు 2.70 లక్షల మంది విద్యార్థులకు నేరుగా నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు.నిఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కేంద్రాలుగా పనిచేస్తాయని, దాంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం పేర్కొన్నారు. అత్యాధునిక వసతులు, ల్యాబొరేటరీలు, స్టేడియాలు, క్రీడా సదుపాయాలతో ఈ పాఠశాలలను నిర్మించేందుకు రూ.21 వేల కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించారు.నిమొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగ సమగ్రాభివృద్ధికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక ప్రయోజన సంస్థ ఏర్పాటు చేయనున్నామని, ఆ సంస్థ ద్వారా తీసుకునే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. విద్యపై చేసే ఖర్చును సాధారణ వ్యయంగా కాకుండా మానవ వనరులపై పెట్టుబడిగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల మోడల్‌ను ప్రశంసిస్తూ, ప్రాజకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మందాడి అనిల్ కుమార్, డాక్టర్ మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీగా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ నియామకం




**గోదావరిఖని:**, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం తెలంగాణ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.నిప్రస్తుతం సింగరేణి సీఎండీగా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సంస్థకు కీలక దశలో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.నికృష్ణ భాస్కర్ గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి పరిపాలనలో మంచి గుర్తింపు పొందారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని తెలంగాణ జెన్‌కోలో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, విద్యుత్ రంగంలో కీలక నిర్ణయాల్లో పాత్ర పోషిస్తున్నారు.నిజెన్‌కో సీఎండీగా కొనసాగుతూనే సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా అదనపు బాధ్యతలు చేపట్టనున్న కృష్ణ భాస్కర్, బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, సంస్థాభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నియామకం ద్వారా సింగరేణి సంస్థకు పరిపాలనా స్థిరత్వం కలుగుతుందని భావిస్తున్నారు.

## విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో
# 'పరం వీర్ దీర్ఘ' ప్రారంభం



**న్యూఢిల్లీ :** విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో 'పరం వీర్ దీర్ఘ' అనే ప్రత్యేక గ్యాలరీని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.నిఈ గ్యాలరీలో దేశ అత్యున్నత సైనిక పురస్కారమైన పరమవీర చక్రను పొందిన 21 మంది వీరుల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. దేశ రక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి, అజేయమైన ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఈ జాతీయ వీరుల గాథలను ప్రజలకు పరిచయం చేయడమే ఈ దీర్ఘ ఉద్దేశమని అధికారులు తెలిపారు. సందర్శకులు ఈ గ్యాలరీ ద్వారా భారత సైనికుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని లోతుగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.నిపరం వీర్ దీర్ఘ ప్రారంభోత్సవం ద్వారా దేశ సాయుధ దళాల గౌరవం, పరాక్రమం, త్యాగాన్ని గుర్తు చేసే వేదిక మరింత బలపడిందని వక్తలు అభిప్రాయపడ్డారు. యువతలో దేశభక్తి, సైనికుల పట్ల గౌరవం పెంపొందించడంలో ఈ గ్యాలరీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విజయ్ దివస్ వంటి విశిష్ట రోజున ఈ దీర్ఘను ప్రారంభించడం భారత సైనిక చరిత్రకు మరింత ప్రాధాన్యతనిచ్చిన చర్యగా భావిస్తున్నారు.నిఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఘన నివాళులు అర్పించామని, వారి ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. పరమవీర చక్ర విజేతల త్యాగాలు, ధైర్యసాహసాలు భారతదేశ ఐక్యత, స్వేచ్ఛకు పునాది అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గం ఎల్పీ సమావేశాలు 21కి వాయిదా: హరీష్ రావు

- పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో తేదీ మార్పు...
- కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో సమావేశం...
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హాజరు...



**హైదరాబాద్,**బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీన నిర్వహించాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు బీఆర్ఎస్ ఎల్పీ సమావేశాలను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్టీ శ్రేణులకు విస్తృత స్థాయి హాజరు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు.నిఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా రాష్ట్రస్థాయి సమావేశాల్లో పాల్గొనేందుకు వీలుగా తేదీ మార్పు చేశామని హరీష్ రావు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని, అందుకే సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆయన వివరించారు.నికేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు పాల్గొంటారని హరీష్ రావు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట వ్యూహాలు, సంస్థాగత బలోపేతం అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరగనున్నాయని అన్నారు.నిరాష్ట్ర రాజకీయ పరిణామాలపై సమీక్షతో పాటు రాబోయే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నట్లు హరీష్ రావు స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీర్ లంచం కేసులో ఏసీబీ దాడులు



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో లంచం డిమాండ్ చేసిన ఘటనలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కీలక దాడులు నిర్వహించారు. తార్నాకలోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ బిల్డింగ్ డివిజన్‌కు చెందిన ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రాకొండ శ్రీనివాసులును లంచం స్వీకరిస్తూ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఫిర్యాదుదారుడు యూనివర్సిటీ ప్రాంగణంలో చేపట్టిన పునరుద్ధరణ పనులకు సంబంధించి రూ.7,37,034 విలువైన బిల్లులను విడుదల చేయడానికి, అలాగే భవిష్యత్తులో కాంట్రాక్టు పనుల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు మొత్తం రూ.11 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఇప్పటికే రూ.5 వేల తీసుకున్న నిందితుడు, మిగిలిన రూ.6 వేల స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ స్పష్టం చేసింది. ప్రభుత్వ సేవల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. అలాగే వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ , ఎక్స్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ భరోసా ఇచ్చింది.

## లెంగ్‌పుయి విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ అధికారిక ప్రవేశం



**లెంగ్‌పుయి (మిజోరాం) :**మిజోరాం రాష్ట్రంలోని ఏకైక విమానాశ్రయమైన లెంగ్‌పుయి ఎయిర్‌పోర్ట్‌లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)ను అధికారికంగా ప్రవేశపెట్టారు. 2025 డిసెంబర్ 15 నుంచి లెంగ్‌పుయి విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ యూనిట్ (ఆూా+ లెంగ్‌పుయి) కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. దీనితో విమానాశ్రయ భద్రత మరింత పటిష్టం కానుంది.నిలెంగ్‌పుయి విమానాశ్రయం మిజోరాం రాష్ట్రానికి ఏకైక విమాన మార్గ ద్వారంగా పనిచేస్తోంది. చుట్టూ కొండలతో, సహజ సౌందర్యంతో అలరారే ఈ విమానాశ్రయం, రాష్ట్ర రాజధాని ఐజ్వాల్‌కు సుమారు 32 కిలోమీటర్ల దూరంలో ఉంది.ప్రయాణికుల భద్రత, సురక్షిత విమానయానం దృష్ట్యా సీఐఎస్ఎఫ్ సేవలు అత్యంత అవసరమని తెలిపారు.నిఈ పరిణామంతో ఈశాన్య భారత ప్రాంతంలోని విమానాశ్రయాల్లో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని భావిస్తున్నారు. లెంగ్‌పుయి విమానాశ్రయం ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు అధిక భద్రత కల్పించడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## మెస్సీ కార్యక్రమ గందరగోళం: బెంగాల్ క్రీడా మంత్రి రాజీనామా



**కోల్‌కతా:** కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ ఘటనలపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించడంతో పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో, స్వేచ్ఛాయుతంగా మరియు న్యాయంగా దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతో తాను పదవిని వీడుతున్నట్లు ఆయన ప్రకటించారు.నితన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి అందజేసినట్లు అరూప్ బిశ్వాస్ తెలిపారు. దర్యాప్తు ప్రక్రియపై ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన సందర్భంగా సాల్ట్‌లేక్ స్టేడియంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మెస్సీ కేవలం 20 నిమిషాల్లోనే కార్యక్రమాన్ని ముగించి వెళ్లిపోవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆగ్రహంతో కొందరు కుర్చీలు ధ్వంసం చేయగా, గుడ్లు విసిరి గందరగోళం సృష్టించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్న వేళ, క్రీడా మంత్రి రాజీనామా చేయడం బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...



**వేములవాడ డిసెంబర్ 16 (మన వార్త)**వేములవాడ పట్టణ శాఖ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జనగామ కనుకసేను నాయీ, ఉపాధ్యక్షులుగా ఎలగందుల దేవయ్య నాయీ, గౌరవ అధ్యక్షులుగా సాగరం దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా జనగామ మల్లికార్జున్, కోశాధికారిగా జనగామ ఓంకార్,సహాయ కార్యదర్శిగా ఎలగందుల రమేష్ , గౌరవ సలహాదారుగా జనగామ తిరుమల్, శ్రీనివాస్ నాయీ లను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు

## ప్రజల నమ్మకంతో మళ్లీ పగ్గాలు చేపట్టిన చంటి...

**–"గ్రామ అభివృద్ధి నా లక్ష్యం" అంటున్న యువ సర్పంచ్...**

**–నూతన సర్పంచ్ చంటికి మహిళా సంఘాల ఘన సన్మానం...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని కేసన్నపల్లె గ్రామంలో



స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోతరాజు చంటిని గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గతంలో చంటి తల్లి పోతరాజు ఎల్లవ్వ సర్పంచ్‌గా ఉన్న కాలంలో కేసన్నపల్లె గ్రామం ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకున్నదని మహిళలు గుర్తు చేశారు.అప్పట్లో అంగన్వాడీ కేంద్రం,గ్రామపంచాయతీ కార్యాలయం,అంతర్గత రహదారులు,వీధిలైట్లు వంటి మౌలిక వసతులు లేక వెనుకబడి ఉన్న గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా చంటి గుర్తింపు పొందారని, గ్రామ సమస్యలను తనవిగా భావించి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.అందుకే గ్రామ ప్రజలంతా ఏకాభిప్రాయంతో మరోసారి చంటిని సర్పంచ్‌గా ఎన్నుకున్నామని చెప్పారు.చంటి నాయకత్వంలో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని,యువత,విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని మహిళా సంఘ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పోతరాజు చంటి మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ప్రేమతో ఆశీర్వదించిన కేసన్నపల్లె గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తనకు మద్దతుగా నిలిచిన గ్రామస్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లంతకుంట మండల సర్పంచులకు ఘన సన్మానం...

**–నూతన ప్రజాప్రతినిధులను సత్కరించిన మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం




నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మామిడి రాజు,పోతరాజు చంటి,శ్రీవాణి□సుమన్ సర్పంచులు,ఉపసర్పంచ్ ఎలుక రామస్వామి,వార్డు సభ్యులు రాకం సుమన్,దయ్యాల శ్రీలత□మహేష్‌లను మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుడిసె ఐలయ్య మాట్లాడుతూ,ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని కోరారు.నూతన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు న్యాయం చేసేలా పని చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**భద్రాద్రి జిల్లా, కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి) డిసెంబర్ 16:**కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సెమి క్రిస్మస్ వేడుకలు అతి వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.నికార్యక్రమంలో ఇసాక్ గ్రూప్ సెక్రటరీ అభిజిత్ భీమ్లా పాస్టర్, అర్పిత్ అభిజీత్ అమ్మగారు ప్రసంగం ద్వారా క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. వారి ప్రసంగాలు అందరిని ఆకట్టుకొని ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి.నిసెమి క్రిస్మస్ సందర్భంగా వచ్చిన ప్రజలకు కేక్ కటింగ్ నిర్వహించి, భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు సమర్థవంతంగా నిర్వహించారు.నివేడుకల్లో సంపత్ బాబు, కమిటీ పెద్దలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## గొల్లపల్లిలో ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ తనిఖీ



**–నిలువలు విక్రయాలపై ఆరా...**

**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ – 16 (మన వార్త)**ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ లో యూరియా నిలువలు, అమ్మకాలు, బిల్లులు ఇతర వివరాలు పరిశీలించారు. ఈ పాస్ యంత్రం ద్వారా విక్రయాల వివరాలు తనిఖీ చేశారు. నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సాగుకు సరిపడా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నితనిఖీలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మండల వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి...

**–మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**

**–ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్నివీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన...**

**వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ –16 (మన వార్త)**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.నిఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉ




న్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.నిఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.నిఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.నిపరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం




**–బంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు...**

**బెజ్జంకి ఎస్సై సౌజన్య...బెజ్జంకి,డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి);**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు ఎన్నికల్లో గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు అందరూ సంయమనం పాటించాలని స్థానిక ఎస్సై సౌజన్య మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.బెజ్జంకి మండలంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎన్నికల కోడ్ ఇంకా అమలులోనే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రచారాలు చేయడం, ర్యాలీలు తీయడం, ఊరేగింపులు నిర్వహించడం, టపాసులు కాల్చడం, మీటింగులు పెట్టడం, డీజేలు వినియోగించడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని గొడవలు పెట్టుకోవడం లేదా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఇప్పటికే నారాయణరావుపేట మండలంలో సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల నేపథ్యంలో సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయని,వాటి కారణంగా బంధాలను పాడు చేసుకోకూడదని, అందరూ సోదరభావంతో మెలగాలని ఎస్సై బెజ్జంకి సౌజన్య సూచించారు.

## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం అద్భుతమైనది

**–కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారు...**

**–సర్పంచుల అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...**

**మధిర,డిసెంబర్ 16(మన వార్త):**రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని,ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద



ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందిబించి మోగించి చరిత్ర సృష్టించారని,పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు.ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు.ఈ విజయ దుందుభిలో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు.మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు,రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85శాతం మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీపడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు.ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి,ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం,ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయి,భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర నియోజకవర్గంలో 131 సర్పంచ్ స్థానాలకు గాను 90 స్థానాలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకొని రికార్డు సృష్టించారని 1983 నుంచి చూస్తే ఈ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడు కూడా ఇంత పెద్ద మొత్తంలో సర్పంచ్ స్థానాలు గెల్చుకోలేదని,తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రతి సర్పంచ్ కూడా రాగద్వేషాలకు అతీతంగా పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తే నాయకుడు కాలేడు అని డిప్యూటీ సీఎం వివరించారు.ఈరోజు నుంచే సర్పంచుల బాధ్యత మొదలైంది కేవలం వ్యవసాయమే కాదు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు విద్యా, వైద్య రంగాలపై సర్పంచులు దృష్టి సారించాలని నిత్యం సమీక్షించాలని తెలిపారు.పిల్లలు ఎంత బాగా చదువుకొని పైకి వస్తే వారు ఊరు గురించి అంత బాగా ఆలోచిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.సర్పంచులు పాఠశాలలను సందర్శించాలి అక్కడ బోధన ఎలా జరుగుతుంది వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో సమీక్షించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు.విద్య, వైద్యం రంగాలపై సర్పంచులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి ఈ రెండు అంశాలపై 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు లేదా తన కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.అంతరాలు లేని సమ సమాజం సృష్టించడం, ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని డిప్యూటీ సీఎం అన్నారు.

## మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం



**మధిర,డిసెంబర్ 16(మన వార్త):** మధిర మున్సిపల్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సర్పంచుల అభినందన సభ అనంతరం ఆయన నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు.మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బందితో వలు అంశాలు చర్చించారు.మున్సిపల్ కార్యాలయం మొత్తం డిప్యూటీ సీఎం కలియ తిరిగారు.ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.కాంట్రాక్టు సిబ్బందికి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులు వాటిని పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత నూతన మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతను పరిశీలించారు.

## తుది దశ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి...

**–జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**–డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన...**

**జమ్మికుంట, డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** మూడవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.నిగ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు–2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.నిహుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు,ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓ లు ఉన్నారు.



## కేజీబీవీల్లో విద్యా ప్రమాణాల మెరుగుపై సబ్ కలెక్టర్ మ్రిణాళి శ్రేష్ట సూచనలు

**–గిరిజన బాలికల ఉన్నత విద్యకు కేజీబీవీ లు మార్గదర్శక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: సబ్ కలెక్టర్...**

**–కేజీబీవీల్లో బోధన, వసతులపై సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...**

**భద్రాచలం, డిసెంబర్ 16: ( మన వార్త ప్రతినిధి).** జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుతున్న గిరిజన విద్యార్థినిల విద్యా ప్రమాణాలను మరింతగా పెంపొందించే విధంగా ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రిణాళి శ్రేష్ట సూచించారు. మంగళవారం దుమ్ముగూడెం మరియు చర్ల మండలాల్లోని కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థినిలు, బోధన సిబ్బందితో పరస్పర చర్చ జరిపారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు పరిశీలించిన అనంతరం విద్యార్థినిలతో భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం నూతనంగా నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతి భోజనం పరిశుభ్రంగా వండించి వడ్డించాలని ఆదేశించారు. వంట సిబ్బంది పరిశుభ్రతతో పాటు వంటగది శుభ్రతపైనా శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, యోగక్షేమాలపై ప్రిన్సిపాళ్లు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆరు కేజీబీవీలలో సిక్ రూమ్‌ల్లో సరైన పడకలు లేకపోవడాన్ని గమనించిన ఆయన త్వరలో వీటికి అవసరమైన పడకలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థినిలలో కంప్యూటర్ అక్షరాస్యత, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు రచనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం కేజీబీవీ ప్రిన్సిపాల్ శోభారాణి, చర్ల ప్రిన్సిపాల్ భానుప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారికి అరకిలో వెండి ఇచ్చిన భాగ్యలక్ష్మి దేవేందర్



**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మహంకాళి అమ్మవారి ఆలయం లో అమ్మవారి వెండి కిరీటం కోసం మంగళవారం సీనియర్ నాయకుడు ఆకుల దేవేందర్ భాగ్యలక్ష్మి దంపతులు అర కిలో వెండి విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నందబాల శర్మ మాట్లాడుతూ శ్రీ మహంకాళి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ,గజ్వేల్ లోని ప్రముఖ ఆలయం మహంకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి వెండి కిరీటం కోసం ఆకుల దేవేందర్ భాగ్యలక్ష్మి దంపతులు అర కిలో వెండి విరాళంగా అందజేయడం అభినందనీయం అని వారి కుటుంబానికి అమ్మవారి దీవెనలు కలకాలం ఉంటాయని, ఆలయ నిర్మాణానికి,అమ్మవారి అలంకరణ ఆభరణాల కోసం విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు

## గిరిజన విద్య అభివృద్ధే లక్ష్యం చర్ల మండలంలో ఐటిడిఏ అధికారి తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, డిసెంబర్ 16: ( మన వార్త ప్రతినిధి).** గిరిజన చిన్నారుల విద్యను పునాది నుంచే బలోపేతం చేయడానికి పలు సంస్కరణలు చేపట్టామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం మెరుగుపడేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. పిల్లలు రాసే పదాలు తప్పులు లేకుండా సరైన క్రమపద్ధతిలో రాయగలిగేలా మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్‌లోని అంశాలను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులు స్వయంగా రాయడం ప్రోత్సాహకరమని, దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తున్నామని ఆయన అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని వద్దిపేట, ఉంజుపల్లి గ్రామాల గిరిజన సంక్షేమ జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల అక్షరమాల పరిజ్ఞానాన్ని, చతుర్వేద పదాల రాతను, గణిత కూడికలు–తీసివేతలు, ఇంగ్లీషు పదాల రాయడం వంటి అంశాలను బోర్డుపై రాయించి పరిశీలించారు. పిల్లల ఉత్సాహభరితమైన ప్రతిస్పందన పట్ల తన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, “ఉద్దీపకం వర్క్ బుక్ ద్వారా గిరిజన చిన్నారులు పాఠాలను అర్థం చేసుకొని చదవడం, రాయడం నేర్చుకుంటున్నారు. ఇంకా వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి” అని సూచించారు. సంబంధిత ఎస్సిఆర్పీలు ప్రతిరోజూ తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించి, అన్ని పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ బోధన నిరంతరంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం చర్ల–పూసుగుప్ప రోడ్డులో నిర్మాణంలో ఉన్న రొట్టెటీ వాగు వంతెన పనులను (వ్యయం రూ. 4.30 కోట్లు) పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేస్తే గిరిజనులకు రాకపోకల్లో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ టి.ఏ. శ్రీనివాస్, ఎస్సి ఆర్పీ జయప్రకాశ్, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించి హామీని నిలబెట్టిన సర్పంచ్ విజయమ్మ...

**ఇల్లంతకుంట,డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసిన చింతపల్లి విజయమ్మ విజయం సాధించారు. ఎన్నికల సమయంలో ఆమె గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని,ముఖ్యంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తొలగిస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో కొంతకాలంగా కోతుల బెడద వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం ఆమెకు తెలిసిందే.అందుకే విజయం సాధించిన తరువాతనే తక్షణమే సమస్య పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించి నల్గొండ జిల్లా సూర్యాపేట నుంచి కోతులను పట్టే వారిని రప్పించి,113 కోతులను బోనులో బంధించి,భద్రతా చర్యలతో అడవి ప్రాంతాలకు తరలించామని ఒక్క కోతికి రూ.500 చొప్పున చెల్లిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కోతుల బెడద లేకుండా సౌఖ్యంగా జీవించగలిగారని సర్పంచ్ విజయమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె కుమారుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు మాట్లాడుతూ,మాకు పదవులు ముఖ్యం కాదు,మా గ్రామ అభివృద్ధి ముఖ్యం.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా అన్ని ప్రయత్నాలు చేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోతుల బెడద లేకుండా ఇచ్చిన మాట తక్షణమే పరిష్కరించినందుకు నూతన సర్పంచ్ విజయమ్మ కి తన కుమారుడి వేణు రావు కి ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత..



**జమ్మికుంట/ హుజూరాబాద్,డిసెంబర్16( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని,ఎంఈఓ ను కార్యాలయ పనులు చేసిన ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు.విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా హుజరాబాద్ పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిహుజూరాబాద్ మండల విద్యాధికారి పై విద్యాశాఖలో పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంలో గల ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని హుజరాబాద్ మండలం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని హుజరాబాద్ మండల విద్యాధికారి మరియు స్కూల్ అసిస్టెంట్ గణితం బోధించవలసిన గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు కుమ్మక్కై కార్యాలయ విధుల పేరిట బోధ నేతర పనులు చేయడం కచ్చితంగా విద్యార్థులకు అన్యాయం చేసినట్లే అని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో , విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు కమిషనర్ సంచాలకులు విద్యాశాఖ డైరెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థులకు పాఠాలు బోధించి జీతాలు పొందవలసిన ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట టైంపాస్ చేశాడని గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు పొందాడని పాఠాలు చెప్పకున్నా జీతాలు పొందడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం ఈ విషయమై దృష్టిసారించి హుజరాబాద్ ఎంఈఓ ను మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను మరియు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఇట్టి విషయమై దశల వారీగా ఉద్యమం ఉధృతం చేస్తానని వీరి అధికార దుర్వినియోగంపై పోస్టర్ ఆవిష్కరణ చేస్తానని హెచ్చరించారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత..



**జమ్మికుంట, డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న సంపూర్ణ అనారోగ్యంతో గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది.నిఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు కలిసి రూ,45,500 ల నగదును ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సహాయం సంపూర్ణ కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ వరుణ తెలిపారు. వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, మరియు ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నిఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ,మనీ,ఆశ కార్యకర్తలు దీపిక,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి బంధం బావి హిందూ స్మశానవాటికను కాపాడండి కమిటీ సభ్యుల ఆందోళన



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, డిసెంబర్ 16 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి బంధం బావి హిందూ స్మశానవాటికను కాపాడాలని డిమాండ్ చేస్తూ, తుర్కపల్లి బొల్లారం డివిజన్ 190 బీఆర్ఎస్ నాయకుడు మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో స్మశానవాటిక కమిటీ సభ్యులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. స్మశానవాటిక భూమి క్రమంగా కబ్జాలకు గురవుతుండటం, మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిరసన చేపట్టినట్లు వారు తెలిపారు.నినిఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గతంలో ఈ హిందూ స్మశానవాటికకు సుమారు 2 ఎకరాలు 38 గుంటల భూమి ఉండేదని, అక్రమ కబ్జాల కారణంగా ప్రస్తుతం కేవలం 1 ఎకరం మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్‌నినిస్మశానవాటిక చుట్టూ స్పష్టమైన హద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే స్మశానవాటికలో తాగునీరు, స్నానాల గదులు, విద్యుత్ లైటింగ్ వంటి మౌలిక వసతులు వెంటనే కల్పించాలని అధికారులను కోరారు.నినిప్రభుత్వం, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి తుర్కపల్లి బంధం బావి హిందూ స్మశానవాటికను కబ్జాల నుంచి కాపాడి, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.నినిఈ ధర్నా కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్య కుమార్, కొలపురం నర్సింగ్ రావు, చంద్ర కుమార్, భాస్కర్, బాలయ్య, బలరాం, శోభన్ బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జ్ గా నంది రవీందర్‌కు పదోన్నతి




**–న్యాయవాదుల అభినందనలు...**

**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జ్ గా నంది రవీందర్ పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో న్యాయవాదులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, రవీందర్ న్యాయరంగంలో చూపిన అంకితభావం, నిజాయితీ, సమర్థతకు ఈ పదోన్నతి నిదర్శనమని తెలిపారు. ప్రాసిక్యూషన్ విభాగంలో తన విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, న్యాయసేవలకు విశేషంగా దోహదపడుతున్న నంది రవీందర్ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని న్యాయవాదులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజలింగు మోతె, రాజారమేష్, ఉమామహేశ్వరి, రజని, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఈజిపి పేరు మార్పుకు వ్యతిరేకంగా ఢిల్లీలో గడ్డం వంశీకృష్ణ నిరసన




**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిపి) పేరు మార్పును నిరసిస్తూ, పార్లమెంట్ లోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట మంగళవారం ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలసి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ,నిఎంజిఎన్ఆర్ఈజిపి పథకంలోని మహాత్మా గాంధీ పేరు తొలగించాలనే ప్రయత్నం రాజ్యాంగంపై చేసిన దాడి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి వెన్నుముక్కగా రూపొందించిన ఈ పథకాన్ని రాజకీయ కారణాలతో బలహీనపరచాలనే ప్రయత్నాన్ని ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు.నిఎంజిఎన్ఆర్ఈజిపి కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఇది పేదలకు పని, గౌరవం, జీవన భద్రతకు హామీ ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కు అని తెలిపారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించి, సంక్షోభ కాలాల్లో ఆశగా నిలిచిన ఈ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం అంటే భారతదేశ ఆత్మపై దాడి చేయడమేనని వ్యాఖ్యానించారు. గాంధీజీ పేరు న్యాయం, శ్రమ, చివరి వరుసలో ఉన్న పేదవాడి ఆశకు ప్రతీక అని తెలుపుతూ,, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా బీజేపీకి గాంధీజీ పేరంటే ఎందుకు భయం అని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదని, రాజకీయ ప్రతీకారమని, ఇది పాలన కాదని, చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమని మండిపడ్డారు. ఎంజిఎన్ఆర్ఈజిపి పై దాడి అంటే రాజ్యాంగంపై దాడే అని స్పష్టం చేస్తూ, గాంధీజీ విలువలను కాపాడేందుకు దేశం మొత్తం ప్రతిఘటిస్తుందని తెలిపారు.

## గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తాం....



**–జప్తి శివునూర్ సర్పంచ్ నర్సింలు....**

**నార్సింగి డిసెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి)** గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నర్సింలు తెలిపారు, నార్సింగ్ మండలం జప్తిశివునూర్ గ్రామ సర్పంచ్ గా నర్సింలు ఉప సర్పంచ్ గా రాములు తో పాటు మరో 9 మంది వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తుల అందరి కోరిక మేరకే పనులు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములు పాలకవర్గ సభ్యులు నాగరాజు ప్రశాంత్ కిషన్ బిక్షపతి బాబు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి



**–లింగాల కమల్ రాజు...**

**మధిర,డిసెంబర్16( మన వార్త)** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను బయటపెట్టి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆరోపించారునిచిలుకూరు గ్రామంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకపోతే సంక్షేమ పథకాలు ఇవ్వము అని బెదిరించటం వారి దిగజారుడుతనం అని అన్నారునిఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అదికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక చోట్ల అల్లర్లు సృష్టించిందని ఆరోపించారు ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని కార్యకర్తలను కాపాడుకుంటామని అన్నారునిఅనంతరం ఇటీవల అనారోగ్యంతో ఉన్న అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నిడమానూరి జయమ్మ గారిని పరామర్శించారునిఅనంతరం మడుపల్లి గ్రామానికి చెందిన.బిఆర్ఎస్ నాయకులు ఐలూరి ఉమామహేశ్వర రెడ్డి గారి తండ్రి గాయపడగా వారిని పరామర్శించారునిని ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర రావు మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర రెడ్డి పట్టణ నాయకులు వంకాయలపాటి నాగేశ్వర రావు ఆళ్ల నాగబాబు నాగులంచ రామారావు చీరాల రాంబాబు బత్తుల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు తప్పితే కఠిన చర్యలు తప్పవు..



**సిద్దిపేట్ జిల్లా, డిసెంబర్ 16, ( మన వార్త ప్రతినిధి )** ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా నివిజయోత్సవ ప్రక్రియలో పటాకులు కాల్చడం, విజయం సాధించిన తర్వాత అనుమతి లేని ర్యాలీలు నిర్వహించడం, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారుల పనికి ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేయబడుతుంది. మొదటి దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 20 కేసులు నమోదు చేయబడినవి.నిరెండవ దశ ఎన్నికల రోజున ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 13 కేసులు నమోదు చేయబడినవి.నిజిల్లాలో మూడవ దశ ఎన్నికలు జరుగుతున్న మండలంలో 163 ( బి ఎం ఎస్ ఎస్ ) సెక్షన్ అమలులో ఉన్నందున, ఒకే చోట ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడానికి అనుమతి లేదు. విజయం సాధించిన తర్వాత ఎటువంటి ర్యాలీలు లేదా ఊరేగింపులకు అనుమతి లేదు.ఎవరైనా సరే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది.

## పెరుగుతున్న వాయు కాలుష్యానికి ప్రజల్లో అవగాహన




**–తానే తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** దేశ రాజధాని ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌పై పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పర్యావరణహిత రవాణా వ్యవస్థల వినియోగమే కాలుష్య నివారణకు మార్గమని బలమైన సందేశం ఇచ్చారు. వాహనాల వల్ల పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలే ఢిల్లీలో వాయు కాలుష్యానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు ముందుండి మార్పుకు దారితీయాలని, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తాను తయారు చేసిన ఎలక్ట్రిక్ బైక్‌తో పార్లమెంట్‌కు రావడం ద్వారా స్వదేశీ సాంకేతికత, ఆవిష్కరణలు, యువత నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఎంపీ వంశీకృష్ణ చేసిన ఈ వినూత్న ప్రయత్నం రాజకీయ వర్గాలు, ప్రజల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.

## భార్య సర్పంచ్ భర్త ఉపసర్పంచ్ – ప్రజాసేవే మా లక్ష్యం ప్రజలతో మమేకమైతాం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో ఆసక్తికరమైన సన్నివేశం వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో చోటుచేసుకుంది. ఆదివారం డిసెంబర్ 14వ తారీఖున రెండో విడత ఎన్నికలలో ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది.ఒకరు సర్పంచ్ బరిలో ఉన్నారంటే ఆ కుటుంబం నుంచి మరొకరు వార్డు స్థానాలకు కూడా బరిలో ఉండరు. ఇక్కడ మాత్రం భార్యాభర్తలు ఇద్దరు పోటీలో ఉండి ఇద్దరూ విజయం సాధించారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నికల్లో భార్య తేజవత్ సరిత నాయక్ సర్పంచ్ విజయం సాధించగా.. ఆమె భర్త తేజావత్ రతన్ నాయక్ ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. భార్యాభర్తలిద్దరూ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉ ఒడడంతో మండలంలో ఈ విషయం చర్చనీయ అంశంగా మారింది. నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మేము ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ సమిష్టి కృషితోటే ఈ విజయం సాధ్యమైందని . టిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ కి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావుకి సహకరించిన.నాయకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్.

## జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూరు, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,హోవార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను, 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా, 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను, 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం, సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి, 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి



**–జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16 (మనవార్త ప్రతినిధి)** జనవరి 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు.నిఅనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.నిభక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ గా భానోత్ కేస్లీ విజయం సమిష్టి కృషితోటే విజయం సాధించాం వీరబాబు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ ప్రత్యర్థులపై 227 మెజారిటీతో ఘన విజయం సాధించారు. రెండో విడత జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థులపై బానోత్ కేస్లీ సర్పంచ్ గా ఐదుగురు వార్డు నెంబర్ లుగా విజయం సాధించారు. తెలంగాణ రెవిన్యూ శాఖ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వీరబాబు బలపరిచిన కాంగ్రెస్ రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన బానోతు కేస్లీ సర్పంచ్ గా గెలుపొందినారు.ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ. సర్పంచ్ గా గెలుపొందిన బానోత్ కేస్లీ గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులను వార్డు నెంబర్లను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇక్కడ ఉన్న నాయకులు అనివార్య కారణాలవల్ల పార్టీకి దూరమయ్యారని గుమ్మడి శ్రీనివాస్ మాత్రమే పార్టీని నమ్ముకొని ఇక్కడ నిలుచున్నారని దానికి ప్రతిఫలంగానే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా భానోత్ కేస్లీ అందరి సహకారంతో గెలుపొందారని వారన్నారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ కేస్లీని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సందర్భంగా నా గెలుపులో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ వీరబాబు కోనేరు చిన్ని గోపాల్ రావు ఆళ్ల మురళి ఆకునూరి కనకరాజు నిమ్మల రాజు రవి అజిత్ ఖాన్ శ్యామ్ శంకర్ సంపత్ మాజీ ఎంపీటీసీ పరమేష్ నిమ్మల సాగర్ బాచి మట్టపర్తి రమేష్ అంతడుపుల శివ అంతడుపుల శ్రీనివాస్ కొంకటి కృష్ణ కొంకటి సత్తి మహిళా నాయకురాలు ఆకునూరి సుప్రియ రాజ్యలక్ష్మి మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిక్కుడువాని పల్లెలో సర్పంచ్ కళ్యాణ్ కు ఘన సన్మానం....



**ఇల్లంతకుంట,డిసెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి );**ఇల్లంతకుంట మండలంలోని చిక్కుడువాని పల్లె గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకాగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోబడిన చింతమడక కళ్యాణ్ ను గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ,చిక్కుడువాని పల్లె ప్రజల నమ్మకంతో ఎన్నుకోబడిన సర్పంచ్ కళ్యాణ్ ప్రతి వార్డులో సమానంగా అభివృద్ధి పథకాలను తీసుకు రావడం ద్వారా గ్రామ సంక్షేమానికి కృషి చేస్తారని మాకు నమ్మకం ఉంది అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చింతమడక కళ్యాణ్ మాట్లాడుతూ,నాపై ప్రజల నమ్మకం నిలబెట్టేలా ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తాను.మాటలకంటే పనితోనే సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు.తనపై విశ్వాసం ఉంచి ఏకాగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామస్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు : ఎస్ఐ భీమరి సృజన



**నార్సింగి డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి)**మరో వ్యక్తికి పాలుకు ఇచ్చిన తన గొర్రెలను చూడడానికి వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు అందిందని నార్సింగి ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూరు కు చెందిన కంతి పోచయ్య (70) తన భార్య కంతి ఎల్లవ్వ తో పాటు ఉంటూ గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా గత వారం క్రితం తన గొర్రెలను మేపడానికి అదే గ్రామానికి చెందిన మాలోత్ రాజు కు పాలుకు ఇచ్చాడు. పాలుకు ఇచ్చిన ఆ గొర్రెల మంద జోగిపేట/ఆందోళ్ గ్రామ పరిధిలో ఉన్నందువల్ల చూసి రావడానికి పోచయ్య ఈ నెల 15 న మధ్యాహ్నం 12 గం ప్రాంతంలో ఇంటి నుంచి జోగిపేట కు బయలుదేరాడు. బయలు దేరినప్పుడు అతని సెల్ ఫోన్ ను ఇంట్లోనే వదిలి వెళ్ళాడు. మధ్యాహ్నామే బయలు దేరిన పోచయ్య రాత్రి వరకు కూడా చేరుకో లేదని మాలోత్ రాజు పోచయ్య కుటుంబ సభ్యులకు తెలిపాడు. పోచయ్య కోసం అన్ని చోట్లా వెతికినా అతని ఆచూకీ లభించలేదు. పోచయ్య కు గత రెండు సం. క్రితం పక్షవాతం వచ్చి అప్పటి నుంచి మందులు వాడుతున్నాడని, అప్పుడప్పుడు జ్ఞాపక శక్తి లేనట్లు ఉండే వాడని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. పోచయ్య చామన ఛాయతో, ఎత్తు 5 ఫీట్ల 6 అంగుళాలు అని ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెలుపు రంగు చొక్కా, తెలుపు రంగు ధోవతి, తువ్వాల వేసుకున్నాడని తెలిపారు. పోచయ్య ఆచూకీ లభించిన వారు పోలీసులకు లేదా నార్సింగి ఎస్ఐ బీమరి సృజన కు 8712657938 నెంబరు పై సమాచారం అందించాలని కోరారు.

## స్వచ్ఛ హరిత కార్యక్రమంలో వెల్జిపూర్ పాఠశాల ఘనత...

**-జిల్లా నుండి ఎంచుకున్న ఉత్తమ పాఠశాలలలో ప్రత్యేక గుర్తింపు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలను స్వచ్ఛ హరిత పాఠశాలల కార్యక్రమం కింద రాష్ట్ర స్థాయి పరిశీలకులు రంగనాథ్ పరిశీలించారు.పరిశీలనలో పాఠశాల పరిసరాల పరిశుభ్రత,పచ్చదనం,కిచెన్ గార్డెన్,వాటర్ హార్వెస్టింగ్,త్రాగునీరు,విద్యార్థుల పరిశుభ్రత,మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.పరిశీలకులు పాఠశాల ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సర్వేలో రంగనాథ్ పరిశీలించారు.ప్రధానోపాధ్యాయులు కాట్నపల్లి స్వామిరెడ్డికి ప్రశంస పత్రం అందజేయబడింది.ఈ కార్యక్రమంలో ఎకోక్లబ్ కోఆర్డినేటర్ అయ్యన్నగారి,హరికృష్ణారెడ్డి,అనురాధ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ కూడా పాల్గొన్నారు.



## తుది దశ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**జమ్మికుంట, డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించడానికి 877 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి గౌస్ అలం తెలిపారు.నిఎన్నికల్లో పాల్గొనే పోలిస్ అధికారులు, సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. ఐదు మండల పరిధిలో జరిగే ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో ఆరుగురు ఏసీపీలు,20 సీఐలు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుళ్లు, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు,178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ౹కమ్యూనికేషన్ మరియు నిఘా సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచామన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని తెలిపారు.నికరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపులుగా గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతి లేదని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు.



## గంగిశెట్టి వెంకటేశం గురుస్వామికి ఘన సన్మానం

**-శబరిమలై వరకు పాదయాత్ర గా వెళ్ళి వచ్చిన వెంకటేశం గురుస్వామి...**

**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన సీనియర్ ఆర్యవైశ్య నాయకుడు గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ ,వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం గురు స్వామికి మంగళవారం గజ్వేల్ పట్టణంలో నాచారం దేవస్థానం డైరెక్టర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుంటూ గజ్వేల్ పట్టణానికి చెందిన గంగిశెట్టి వెంకటేశం గురు స్వామి ఇటీవల గజ్వేల్ నుండి శబరిమలై వరకు విజయవంతంగా పాదయాత్ర చేసి గజ్వేల్ చేరుకున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని,గతంలో కూడా గజ్వేల్ నుండి శబరిమలై వరకు పాదయాత్ర చేపట్టిన వెంకటేశం గురు స్వామి రెండవసారి హైదరాబాద్ నుండి శబరిమలై వరకు పాదయాత్ర చేయడం జరిగిందని, అన్నారు అయ్యప్ప మాల ధారణ శ్రేష్టమని అయ్యప్ప మాలధారణ వేసుకున్నవారికి సకల పాపాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని అన్నారు, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కాశీనాథ్,సిరిపురం సత్యనారాయణ,కైలాస ప్రశాంత్, గంగిశెట్టి భాస్కర్,ఉమేష్,ఉప్పల చంద్ర శేఖర్, రామారం రమేష్, ఉప్పల విజయ్ కుమార్, కొమరవెల్లి రమేష్,గంగిశెట్టి సంజీవ్, మణికంఠ, విజయ్,సాకేత్,చంద్ర మౌళి, గంగిశెట్టి సాయిరాం,గంగిశెట్టి వెంకటేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## దిలాల్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గిరి ప్రదక్షణ



**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో మంగళవారం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణ 42 వ నెల భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని ప్రతి నెల భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేస్తున్నారని గిరి ప్రదక్షణ వల్ల సిరిసంపదలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని, అనారోగ్య సమస్యలు దరి చేరవని, స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పురోహితులు నర్సింలు శర్మ, నరేష్ శర్మ బన్నీ శర్మ, నాయకులు సంతోష్ రెడ్డి, రాజేశం గుప్తా బాలేశం గుప్తా, భద్రయ్య గుప్తా,ముత్యం రెడ్డి రాజు రెడ్డి నరసింహారెడ్డి కొండల్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, లచ్చి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, బాల గౌడ్, అయ్యప్ప స్వాములు,చిన్నారులు,మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిసిన పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి. డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి.**తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులకు మరియు వార్డు సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి వెంకట్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, నాయకులు మాజి ఎంపీటీసీ సిల్వేరి నర్సమ్మ,వార్డు సభ్యులు శివగల రమేష్, బర్ల మల్లేష్, తూల పద్మ లట్టుపల్లి వసంత, అబ్దుల్ వాజిద్, బుడిగళ్ళ రాధిక ,బుడిగళ్ల నరసింహ శివ,గళ్ళ మారియ, జనీగేలా నరసింహ,గ్రామ నాయకులు మురళి యాదయ్య, జాంగిర్ బషీర్, గౌస్, రాములు, రామస్వామి, నరసింహ, లక్ష్మీనారాయణ , రాములు. తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన నాయిని సందీప్



**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** అనారోగ్యంతో విగతజీవిగా పడి ఉన్న వానరానికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని సందీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డులో ఒక వానరం విగతజీవిగా పడి ఉందని కాలనీ వాసులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా చలనం లేకుండా ఉన్న వానరాన్ని తీసుకొని వెళ్లి కల్పకవనం అర్బన్ పార్క్ లో అంత్యక్రియలు ( పూడ్చివేయడం ) నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ చారి, స్వామి యాదవ్ లు పాల్గొన్నారు.

# యువతరం యూత్ ఆధ్వర్యంలో

## ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ బోర్డు ఏర్పాటు

**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** యువతరం యూత్ ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ పేరు బోర్డును మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువతరం యూత్ నాయకులు మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి గ్రామ పేరు సూచిక బోర్డు లేక ఈ గ్రామానికి కొత్తగా వచ్చే వాహనదారులు, అధికారులు, పండుగలకు వచ్చే చుట్టాలు ఈ గ్రామం పేరు తెలియక అయోమయానికి గురవుతున్నారు. వెళ్లే దారిలో ఎవరైనా కనిపిస్తే పల్లెపహాడ్ గ్రామ ఎక్కడుంది అని అడగడం జరుగుతుంది అన్నారు. విషయం తెలుసుకున్న యువతరం యూత్ నాయకులు వెంటనే ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు యువతరం యూత్ నాయకులను అభినందించారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సలహాదారులు బాబు, జాయింట్ సెక్రెటరీ స్వామి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ శేఖర్, శేఖర్, శ్రీకాంత్, సభ్యులు బాబు, అనిల్, యాదయ్య, కరుణాకర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి 90,000/- రూపాయల జరిమానా...

**-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దు...**



**గజ్వేల్ డిసెంబర్ 16 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (09) మందికి 90,000/- రూపాయల జరిమానా విధించారు నిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.యం. మురళిని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.

# పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్...



**మందమర్రి, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్ తెలిపారు. మంగళవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 112 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 29 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డివైపిఎం ఆసిఫ్, పర్సనల్ విభాగం ఒఎస్ రాజలింగు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ గా డి కృష్ణ భాస్కర్

**-సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి సంస్థ ప్రస్తుత సిఎండి ఎన్ బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సిఎండి (ఎఫ్ఏసి)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం ఆయన హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చైర్మన్ ఎన్ బలరామ్ నుండి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎం లు ఘన స్వాగతం పలికారు. కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కార్యదర్శి గాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరించారు.



# మొక్కుబడి చెల్లించిన బిఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు



**మందమర్రి, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామికి బిఆర్ఎస్ శ్రేణులు మొక్కు బడి చెల్లించారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి కృష్ణ కాంత్ ఆచార్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కుబడిగా 51 కొబ్బరి కాయలను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఓ రాజశేఖర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో బాగుండాలని, ఆయన జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్

**-శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం...**

**-రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...**

**మంచిర్యాల, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలో మూడవ విడతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల లలో మూడవ విడుత 04 మండలాలలో 91 గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో, 121 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి 05 మండలాలలో 102 గ్రామ పంచాయతీలు, 868 పోలింగ్ కేంద్రాలలో,128పోలింగ్ లొకేషన్స్ కలవని, మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 563 కలవని వివరించారు.నిమూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లునిమూడో విడత పోలింగ్ నేపథ్యంలో డీసీపీ లు□02, ఏసీపీ లు□07, సీఐ లు □32, ఎస్ఐ లు □97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు□270, కానిస్టేబుళ్లు □520, హోం గార్డులు □240, ఆర్మ్డ్ సిబ్బంది □190, క్యూఆర్టీ టీమ్స్□54, రూట్ మొబైల్ పార్టీలు □57,నిమిగతా సిబ్బంది సుమారు 200 మంది, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సున్నితమైన (క్రిటికల్), అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటు తోపాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితులను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు, గొడవలు, అక్రమ మద్యం, డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆర్కేపీ సిహెచ్పిలో భాయి బాట



**మందమర్రి, డిసెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పి లో బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అనంతరం సిహెచ్పీ ఎస్ఈ (ఈఅండ్ఎం) ఏ చంద్రమౌళి తో సమస్యలపై చర్చించారు. అనంతరం యూనియన్ సిహెచ్పి పిట్ కార్యదర్శి శనిగారపు రాములు ఆధ్వర్యంలో ఏరియా ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారిగా సిహెచ్పి ఎస్ఈ ఏ చంద్రమౌళి నియమితులైన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై సత్యనారాయణ, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, సిహెచ్పి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సిహెచ్ మధుబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా మోహన్, నాయకులు కాంపెల్లి తిరుపతి, మంతెన గోపి, ఆర్ తిరుపతి, ఎస్కె ముస్తఫా, గోపతి శ్రీనివాస్, కాంపెల్లి నర్సయ్య, రాపోలు శ్రీనివాస్, పత్తి రాజిరెడ్డి, జాడి లలిత, జహీర్ బేగ్, బత్తుల మల్లేష్, సిహెచ్పి కార్మికులు పాల్గొన్నారు.

# క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,450..



**జమ్మికుంట, డిసెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి మంగళవారంని రూ 7,450 పలికింది.37 వాహనాలలో 253 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7,200, కనిష్ట ధర రూ. 69,00 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.క్రయ విక్రయాలను ఇన్చార్జి కార్యదర్శి రాజా పరిశీలించారు.

# అనారోగ్యంతో మాజీ ఏఎంసీ డైరెక్టర్ మృతి



**చిన్నశంకరంపేట డిసెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి)** అనారోగ్యం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాజీ ఏఎంసి డైరెక్టర్, బి ఆర్ ఎస్ నాయకుడు రాజన్న గారి సంజీవరెడ్డి మంగళవారం మృతి చెందాడు. వివరాలలోకి వెళ్తే చిన్న శంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన రాజన్న గారి సంజీవరెడ్డి రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ బరిలో నిలిచి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుతో అస్వస్థతకు గురయ్యాడు . ఉటావుటిన కుటుంబీకులు మెరుగైనకు చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో రోజురోజుకీ అరోగ్యం క్షీణించి మంగళవారం రాత్రి మృతి చెందాడు. సంజీవరెడ్డి అకాల మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మెదక్ నియోజకవర్గం బీ ఆర్ఎస్ ఇంచార్జి తిరుపతి, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు సంతాపం ప్రకటించారు.

# డెబిట్ కార్డు ఉన్నవారికి బంపర్ ఆఫర్...




**హైదరాబాద్** దేశంలో బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ డెబిట్ కార్డు అనివార్యంగా మారిపోయింది. ఏటీఎంల్లో నగదు ఉపసంహరణ, ఆన్‌లైన్ చెల్లింపులు, షాపింగ్ వంటి అవసరాలకు మాత్రమే కాదు.. ఈ డెబిట్ కార్డు ద్వారా ఉచితంగా జీవిత, ప్రమాద బీమా కూడా లభిస్తుందన్న విషయం చాలామందికి తెలియదు. సరైన అవగాహన లేకపోవడం వల్ల లక్షల మంది ఖాతాదారులు ఈ విలువైన ప్రయోజనాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు.నిడెబిట్ కార్డుతో అనుసంధానమైన ఈ బీమా సాధారణంగా గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ రూపంలో ఉంటుంది. ప్రమాదవశాత్తూ మరణం, శాశ్వత లేదా పాక్షిక వైకల్యం, రోడ్డు, రైలు ప్రమాదాలు, కొన్ని సందర్భాల్లో విమాన ప్రయాణంలో జరిగే ప్రమాదాలు, కార్డు మోసం వంటి పరిస్థితుల్లో ఈ బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే ఈ కవరేజ్ ఆటోమేటిక్‌గా అమలులోకి రాదు. నిర్దిష్ట కాలవ్యవధిలో కనీసం ఒక లావాదేవీ అయినా చేయడం తప్పనిసరి.నిడెబిట్ కార్డు బీమా కవరేజ్ మొత్తం బ్యాంక్, కార్డు రకం, ఖాతా స్వభావాన్ని బట్టి మారుతుంది. సాధారణ కార్డులపై యాభై వేల రూపాయల నుంచి కవరేజ్ ప్రారంభమవుతుండగా, ప్రీమియం లేదా ప్లాటినం కార్డులపై కోటి రూపాయల వరకు కూడా బీమా రక్షణ లభించే అవకాశముంది. రోడ్డు, రైలు ప్రమాదాలతో పాటు విమాన ప్రయాణంలో జరిగే ప్రమాదాలకు కూడా ఈ బీమా వర్తిస్తుంది. అయితే విమాన ప్రమాద కవరేజ్ పొందాలంటే టికెట్‌ను అదే డెబిట్ కార్డుతో కొనుగోలు చేయడం వంటి షరతులు ఉండవచ్చు.నిడెబిట్ కార్డు బీమా పనిచేయాలంటే లావాదేవీ షరతు అత్యంత కీలకం. కొన్ని బ్యాంకుల్లో గత ముప్పై రోజుల్లో కనీసం ఒక ఆన్‌లైన్ లేదా పాయింట్ ఆఫ్ సేల్ లావాదేవీ ఉండాలి. మరికొన్ని బ్యాంకుల్లో అరవై లేదా తొంభై రోజుల వ్యవధిలో కనీసం ఒక లావాదేవీ తప్పనిసరి. ఈ నిబంధనలు బ్యాంక్‌కు బ్యాంక్‌కు భిన్నంగా ఉంటాయి. లావాదేవీ లేకపోతే బీమా కవరేజ్ అమలులోకి రాదన్న విషయాన్ని ఖాతాదారులు గుర్తుంచుకోవాలి.నిబీమా క్లెయిమ్ ప్రక్రియలో కూడా కొన్ని కీలక పత్రాలు అవసరం అవుతాయి. నామినీ వివరాలు, క్లెయిమ్ ఫారం, కార్డుదారి మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఐఆర్ లేదా పంచనామా వంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదంలో చికిత్స పొందుతూ మరణిస్తే ఆసుపత్రి అడ్మిషన్, చికిత్సకు సంబంధించిన పత్రాలు కూడా అవసరం అవుతాయి. సాధారణంగా ప్రమాదం జరిగిన అరవై రోజుల లోపే క్లెయిమ్ దాఖలు చేయాల్సి ఉంటుంది.నిశాలరీ అకౌంట్ ఉన్నవారికి డెబిట్ కార్డు ద్వారా మరింత ప్రత్యేకమైన బీమా రక్షణ లభిస్తుంది. కొన్ని బ్యాంకుల్లో కార్డు రకాన్ని బట్టి రెండు లక్షల నుంచి ఇరవై ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద మరణ బీమా అందిస్తున్నారు. ఇది ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద భరోసాగా నిలుస్తోంది.నిడెబిట్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తమ కార్డుకు బీమా కవరేజ్ ఉందా లేదా, లావాదేవీ షరతులు ఏమిటి, ఎంత మొత్తానికి బీమా వర్తిస్తుంది అనే విషయాలను ముందుగానే బ్యాంక్‌ను సంప్రదించి తెలుసుకోవాలి. చిన్న అవగాహన, కాస్త జాగ్రత్త మీకు తెలియకుండానే లభిస్తున్న ఈ ఉచిత బీమాను అవసరమైన సమయంలో మీ కుటుంబానికి పెద్ద రక్షణగా మార్చుతుంది.

# బేబీ కార్న్ ఉపయోగాలు...



సాధారణంగా మనం స్వీట్ కార్న్, మొక్కజొన్నలు వంటివి చూస్తూనే ఉన్నాము. అయితే బేబీ కార్న్ అనేది కూడా చాలా రుచికరమైనవే.. ఇవి పూర్తిగా ఆకులతో చుట్టబడినట్టుగా ఉంటాయి. పురుగుమందుల ప్రభావం కూడా పెద్దగా ఉండదు.. బేబీ కార్న్ లో ఎక్కువగా కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్స్, క్యాల్షియం, విటమిన్ ,ఐరన్ వంటివి చాలా సమృద్ధిగా లభిస్తాయి. ఇందులో ఎలాంటి కొవ్వు లేకుండా ఫైబర్ కంటెంట్ మాత్రమే పుష్కలంగా లభిస్తుంది. ఇందులో కూడా చాలా తక్కువ క్యాలరీలు కలిగి ఉంటుంది. దీనివల్ల గుండె ఆరోగ్యంగా ఉండేలా సహాయపడుతుంది. బేబీ కార్న్ అనేది యాంటీ ఆక్సిడెంట్ పవర్ హౌస్గా పిలుస్తారు. ఇది రోగనిరోధక వ్యవస్థను సైతం వెంటనే అందించడానికి సహాయపడతాయి. బేబీ కార్న్ మంచి ఆరోగ్యాన్ని కూడా కాపాడడానికి అవసరమైన సమయాలలో విటమిన్స్ ఖనిజాలు కూడా అందిస్తాయి. బేబీ కార్లలో డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు తినడం వల్ల రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలను కూడా పెరగకుండా చేస్తుంది. జీర్ణ క్రియ సమస్యలతో ఇబ్బంది పడేవారు.. ఇది ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. బేబీ కార్న ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల జీర్ణక్రియలో సహాయపడతాయి. సాధారణ ప్రేగు కదలికలను కూడా ప్రోత్సహించడానికి అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ బేబీ కార్న్ చాలా మంచిది. బేబీ కార్న తినడం వల్ల చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందట. ఇందులో విటమిన్-wŸ పుష్కలంక లభిస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మ కణాలను సైతం పునరుద్ధరించడానికి ఉపయోగపడతాయి.. చర్మం మృదువుగా కనిపించిన కొలెస్ట్రాల్ తగ్గాలంటే వీటిని తినాల్సిందే. ఇందులో ఉండేటువంటి ఫైబర్ కొలెస్ట్రాలను సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుందట. బేబీ కార్న్ లో కెరోటి నాయిడులు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. బేబీ కార్న్ లో పొటాషియం మరియు ఫైబర్ కలయిక ఉండటం వల్ల రక్తపోటును కూడా నియంత్రించడానికి సహాయపడుతుంది. దీనివల్ల ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు.

# థైరాయిడ్ తగ్గాలంటే ఇవి తినాల్సిందే?



ఈ రోజుల్లో చాలా మందిని కూడా ఎంతగానో వేధిస్తున్న సమస్య థైరాయిడ్.ఈ సమస్య ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా వస్తుంది.ఇది తీవ్రమైన జీవనశైలి వ్యాధి, ఇది చాలా కాలంగా సరైన ఆహారం ఇంకా నిశ్చల జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో ఎక్కువగా వస్తుంది.పసుపు పాలు ఎంతో ఆరోగ్యకరమైన, చాలా ప్రయోజనకరమైన పానీయం. అందుకే ఖచ్చితంగా ప్రతిరోజూ కూడా పసుపు పాలు తాగాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ పానీయం థైరాయిడ్ గ్రంథి వాపును ఎంతో తగ్గిస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత కూడా మెరుగుపడుతుంది.చమోమిలే టీ, గ్రీన్ టీ, అల్లం టీ, ఫెన్నెల్, జీలకర్ర, ఆకుకూరల వంటి కొన్ని హెర్బల్ టీలు తాగడం థైరాయిడ్ మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇంకా అంతేకాకుండా, ఇది ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అలాగే ఆకుకూరల రసంలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో చాలా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోయి రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా, అవి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి.బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్‌లో విటమిన్ ఎ, బి, సి, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు లెఐకోపీన్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల థైరాయిడ్ గ్రంధికి అవసరమైన పోషణ అందుతుంది. దాని పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఎన్నో ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న మజ్జిగ ప్రేగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ప్రోబయోటిక్ గా ఉపయోగపడుతుంది. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. ఇంకా ఎన్నో సమస్యలను దూరం చేస్తుంది.

# మైగ్రేన్ తగ్గిపోవాలంటే..?



మైగ్రేన్ తగ్గిపోవాలంటే క్రమంగా కెఫిన్ తీసుకోవడం ఖచ్చితంగా తగ్గించాలి.ఎల్లప్పుడూ కూడా హైడ్రేటెడ్ గా ఉండాలి. అలాగే ఖచ్చితంగా ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను మైంటైన్ చేస్తూ ఉండాలి.ఇంకా అలాగే యోగా వంటి వ్యాయామాలు అలవాటు చేసుకోండి. ఖచ్చితంగా సమయానికి నిద్రపోవాలి.అధిక ఉష్ణోగ్రతలు గాలి నాణ్యతను మరింత దిగజార్చుతాయి. ఇది కాలుష్యం, అలెర్జీ కారకాలకు దారితీస్తుంది. కొంతమందికి ఈ వాతావరణ మార్పు సైనస్ తలనొప్పిని ప్రేరేపిస్తుంది. మైగ్రేన్ పరిస్థితులను తీవ్రతరం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మైగ్రేన్ రిస్క్ తగ్గాలంటే కొన్ని ఆహారాలు, పానీయాలు మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.కార్బోనేటేడ్ డ్రిరక్స్, ఎనర్జీ డ్రిరక్స్ ఇంకా కాఫీ మైగ్రేన్‌లను తీవ్రతరం చేస్తాయి. కొంతమందికి వేసవిలో మైగ్రేన్‌లు ఎక్కువ అవుతాయి. ఇది ప్రధానంగా అధిక ఉష్ణోగ్రత, తేమ, పగటిపూట సూర్యరశ్మికి గురికావడం వంటి కారణాల వల్ల జరుగుతుంది. కెఫీన్ కొందరిలో మైగ్రేన్‌లను మరింత తీవ్రతరం చేస్తుంది. కెఫిన్ కలిగిన పానీయాల వినియోగం వల్ల మైగ్రేన్‌లు, తేలికపాటి నిర్జలీకరణంపై ప్రత్యక్ష ప్రభావం వల్ల తలనొప్పి రావచ్చు. సన్‌స్క్రీన్ లోషన్స్ లేదా పెస్టిసైడ్స్‌లోని కొన్ని రసాయనాలు వాటి బలమైన సువాసనల కారణంగా మైగ్రేన్ బాధితులలో తలనొప్పిని ప్రేరేపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వేసవి కాలంలో తలనొప్పులు రావడానికి ప్రధాన కారణం ఉష్ణోగ్రతలు పెరగడమే అంటున్నారు వైద్యులు. డీహైడ్రేషన్ మైగ్రేన్‌లకు కారణమవుతుంది. విపరీతమైన వేడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. మీరు ఉపశమనం కోసం మాత్రను తీసుకునే ముందు మీ శరీరం బాగా హైడ్రేట్ అయ్యిందని నిర్ధారించుకోండి. అప్పుడు నీరు పుష్కలంగా తాగాలి. ఎలక్ట్రోలైట్స్ కోల్పోకుండా ఉండటానికి నిమ్మకాయ నీటిలో ఉప్పు కలుపుకుని తాగితే మంచిది.మైగ్రేన్ సమస్య చాలా మందిని కూడా ఎంతగానో ఇబ్బంది పెడుతుంది. వేసవి కాలంలో మైగ్రేన్ బాధితుల సంఖ్య పెరుగుతుందని అనేక నివేదికలు సూచిస్తున్నాయి. వేసవి కాలంలో మైగ్రేన్లు మరింత తీవ్రమవుతాయి కాబట్టి ఖచ్చితంగా పైన పేర్కొన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించండి.

# నిద్రలేమికి చెక్ పెట్టే ఆహారాలు?



నిద్రలేమి కారణంగా బలహీనమైన రోగనిరోధక శక్తి, అధిక రక్తపోటు, బలహీనమైన జ్ఞాపకశక్తి ఇంకా అలాగే దృష్టి లేకపోవడం వంటి సమస్యలకు ఖచ్చితంగా దారి తీస్తుంది.సరిగ్గా నిద్ర లేకపోవడం వల్ల చిరాకు, అలసట ఇంకా అలాగే మానసిక కల్లోలం వంటి సమస్యలు కూడా ఎక్కువగా వస్తాయి. అయితే తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులని చేసుకోవడం వల్ల ఖచ్చితంగా మనం నిద్రలేమి సమస్యకి చాలా ఈజీగా చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.యాపిల్స్‌లో ఫైబర్, నేచురల్ షుగర్స్ ఉంటాయి, ఇవి మన శరీరంలో బ్లడ్ షుగర్‌ని మెయింటెయిన్ చేయడానికి సహాయపడతాయి. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం వల్ల మంచి నిద్ర వస్తుంది.బొప్పాయిలో విటమిన్ సి, ఇ, ఫోలేట్ , పొటాషియం పుష్కలంగా ఉంటాయి. పొటాషియం కండరాలను రిలాక్స్ చేస్తుంది. ఇందులో పాపైన్ అనే ఎంజెయిమ్ కూడా ఉంటుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మంచి జీర్ణక్రియ వల్ల నిద్ర కూడా మెరుగుపడుతుంది. నారింజ అనేది యాంటీ ఆక్సిడెంట్లకు పెట్టింది పేరు. అలాగే ఇందులోని విటమిన్ సి నిద్రలేమి నుంచి ఉపశమనం లభిస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఒత్తిడిని తగ్గించడంలో ఇది ఉపయోగపడుతంది.అలాగే విటమిన్ సి పుష్కలంగా ఉండే కివిలో సెరోటోనిన్ ఇంకా పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడానికి, నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.అలాగే చెర్రీలు కూడా నిద్రలేమి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వీటిలోని మెలటోనిన్ అనే హార్మోన్, నిద్ర చక్రాన్ని సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. మంచి నిద్రకు ఈ హార్మోన్ చాలా అవసరం. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.అరటిపండ్లు విటమిన్ బి6, మెగ్నీషియం వంటి పోషకాలను కలిగి ఉండటం వల్ల నిద్రలేమి నుండి ఉపశమనం కలిగిస్తుంది.

# హైప్ తగ్గిన చిరు విశ్వంభర..




**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఫాంటసీ చిత్రం విశ్వంభర విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం భారీ అంచనాల మధ్య ప్రారంభమైన ఈ సినిమా ఇప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ దశలోనే కొనసాగుతోంది. తొలుత 2026 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావించారు. ఆ దశలో విడుదల చేసిన టీజర్ ఆశించిన స్థాయిలో స్పందన రాబట్టలేకపోయింది. ముఖ్యంగా విజువల్స్‌పై అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో, సినిమా బజ్ ఒక్కసారిగా తగ్గిన పరిస్థితి నెలకొంది.నిఈ నేపథ్యంలో విశ్వంభర చిత్రాన్ని పూర్తిగా కొత్తగా నిలబెట్టేందుకు మేకర్స్ దృష్టి పెట్టినట్లు సమాచారం. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో రాజీ పడకుండా, ప్రేక్షకులకు నిజమైన విజువల్ ఫీస్ట్ అందించాలనే లక్ష్యంతో భారీ మార్పులు చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు కీలక సన్నివేశాలను తిరిగి రూపొందించినట్లు టాక్. అందుకే సినిమా విడుదలను 2026 సమ్మర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.నిఇప్పటివరకు విశ్వంభరపై సాధారణ ప్రేక్షకుల్లో గానీ, మెగా అభిమానుల్లో గానీ భారీ హైప్ కనిపించడం లేదన్నది ఓ వాస్తవం. ఈ పరిస్థితిని మార్చేందుకు మేకర్స్ వ్యూహం సిద్ధం చేశారు. త్వరలోనే పవర్‌ఫుల్ కంటెంట్‌తో కూడిన కొత్త టీజర్‌ను విడుదల చేసి సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచాలని ప్లాన్ చేస్తున్నారని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. ఈ టీజర్‌లో చిరంజీవిని ఇప్పటివరకు ఎవరూ చూడని స్థాయిలో చూపించనున్నారని ప్రచారం సాగుతోంది.నిఈ సినిమాతో స్టార్ హీరోయిన్ త్రిష చాలా ఏళ్ల తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలోకి రీ ఎంట్రీ ఇవ్వడం మరో ప్రధాన ఆకర్షణగా మారనుంది. చిరంజీవి త్రిష కాంబినేషన్‌పై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న మరో సినిమా విడుదలైన తర్వాతే విశ్వంభర ప్రమోషన్స్‌ను భారీ స్థాయిలో ప్రారంభించాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. సరైన టీజర్‌తో సరైన హైప్ వస్తే, విశ్వంభర మళ్లీ రేసులోకి రావడం ఖాయమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు దక్కించుకున్న కేకేఆర్..




**-ఐపీఎల్ వేలంలో విదేశీ ఆటగాడికి హైఎస్ట్ ధర...**

**అబుదాబి** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం అబుదాబిలో ఘనంగా ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేయగా, ఆ వెంటనే జట్ల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. తొలుత జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చాడు. అయితే ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపించకపోవడంతో అతడు అమ్ముడుపోలేదు. అనంతరం డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా, ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.2 కోట్లకు దక్కించుకుంది. పృథ్వీ షా, డెవాన్ కాన్వే లాంటి పేరున్న ఆటగాళ్లు కూడా ఆశ్చర్యకరంగా అమ్ముడుపోకుండా నిలిచిపోయారు.నిఅసలు ఆసక్తి అంతా కామెరాన్ గ్రీన్ వేలానికి వచ్చిన సమయంలో నెలకొంది. రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చిన గ్రీన్‌ను మొదట ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ రంగంలోకి దిగడంతో పోటీ తీవ్రత పెరిగింది. ధర రూ.13 కోట్ల దాటిన తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా బరిలోకి దిగింది. చెన్నై, కోల్‌కతా మధ్య సాగిన రసవత్తర పోటీ చివరకు కేకేఆర్‌కు అనుకూలంగా ముగిసింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ కామెరాన్ గ్రీన్‌ను ఏకంగా రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసి సంచలనం సృష్టించింది.నిఈ ధరతో గ్రీన్ ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. మొత్తం వేలాల్లో అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల జాబితాలో రిషబ్ పంత్ రూ.27 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా, శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు కామెరాన్ గ్రీన్ రూ.25.20 కోట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఇదిలా ఉండగా, గ్రీన్ తర్వాత వేలానికి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ జట్టూ ఆసక్తి చూపించకపోవడంతో అతడు కూడా అమ్ముడుపోలేదు. ఈ వేలంతో ఐపీఎల్ 2026 సీజన్‌పై అంచనాలు మరింత పెరిగాయని క్రికెట్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది

# ఇండస్ట్రీలో గట్టి బజ్ క్రియేట్




**హైదరాబాద్** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది పై అంచనాలు రోజురోజుకీ భారీగా పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ఇండస్ట్రీలో గట్టి బజ్ క్రియేట్ చేసింది. ముఖ్యంగా ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ చికిరి పాట ప్రేక్షకులు, అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన క్యాచీ ట్యూన్స్, పవర్‌ఫుల్ బీట్‌లు ఈ పాటను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. రామ్ చరణ్ ఎనర్జిటిక్ ప్రెజెన్స్, మాస్ హుక్ స్టెప్స్ సోషల్ మీడియాలో ట్రెండ్‌గా మారాయి. అభిమానులు రీల్స్, వీడియోలతో చికిరిని వైరల్ చేస్తూ హవా కొనసాగిస్తున్నారు.నివ్యూ కౌంట్ పరంగా కూడా ఈ పాట సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. కేవలం తెలుగులోనే 100 మిలియన్ వ్యూస్ దాటగా, అన్ని భాషలను కలుపుకుని 150 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. ఈ రికార్డు పెద్ది సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచింది. సినిమాలో రామ్ చరణ్ మాస్ లుక్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుండగా, ఆయనకు జోడిగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.నిభారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అన్ని హంగులు సమకూర్చుకుని తెరకెక్కుతున్న పెద్ది చిత్రాన్ని 2026 మార్చి 27న గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. కొన్ని కీలక సన్నివేశాలను ఢిల్లీలో చిత్రీకరించే అవకాశముందని యూనిట్ వర్గాలు తెలిపాయి. జనవరి చివరి నాటికి టాకీ పార్ట్ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొత్తానికి చికిరి పాటతోనే పెద్ది సినిమాపై క్రేజ్ పీక్స్‌కి చేరిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రూ.7 కోట్లకు వెంకటేశ్ అయ్యర్‌ను దక్కించుకున్న ఆర్సీబీ







**అబుదాబి** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు ముందు మంగళవారం అబుదాబి వేదికగా మినీ వేలం ఘనంగా ప్రారంభమైంది. పది ఫ్రాంచైజీల్లో మొత్తం 77 స్లాట్లు ఖాళీగా ఉండగా, ఈ వేలంలో 350 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ జాబితాలో పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, వెంకటేశ్ అయ్యర్‌తో పాటు కామెరాన్ గ్రీన్ వంటి స్టార్ ఆటగాళ్లు కూడా ఉండటం ఆసక్తిని పెంచింది. మొత్తం షార్ట్‌లిస్ట్‌లో 16 మంది క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్లు, 98 మంది క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు, 230 మంది అన్‌క్యాప్డ్ భారతీయులు, 14 మంది అన్‌క్యాప్డ్ ఓవర్సీస్ ప్లేయర్లు ఉన్నారు.నిఇప్పటి వరకు జరిగిన వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ నిలిచాడు. అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసి, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు నెలకొల్పింది. ఆ తర్వాత భారత ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య పోటీ నెలకొంది. చివరకు ఆర్సీబీ రూ.7 కోట్ల ధరతో వెంకటేశ్ అయ్యర్‌ను తమ జట్టులోకి తీసుకుంది.నిఆల్‌రౌండర్ల విభాగంలో వేలానికి వచ్చిన గస్ అట్కిన్సన్, రచిన్ రవీంద్ర, లియామ్ లివింగ్‌స్టోన్ అమ్ముడుపోలేదు. అలాగే రూ.1 కోటి బేస్ ప్రైజ్‌తో వచ్చిన వియాన్ ముల్డర్, దీపక్ హుడా కూడా ఫ్రాంచైజీల ఆసక్తి పొందలేకపోయారు. శ్రీలంక స్టార్ ఆల్‌రౌండర్ వనిందు హసరంగాను లక్నో సూపర్ జెయింట్స్ రూ.2 కోట్లకు దక్కించుకుంది.నిదక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్ మళ్లీ ముంబయి ఇండియన్స్‌కే చేరాడు. అతడిని ముంబయి జట్టు రూ.1 కోటి బేస్ ప్రైజ్‌కు కొనుగోలు చేసింది. ఇక బెన్ డకెట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు తీసుకోగా, న్యూజిలాండ్ ఆటగాడు ఫిల్ అలెన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ అదే ధరకు దక్కించుకుంది. న్యూజిలాండ్ బౌలర్ జాకబ్ డఫీని ఆర్సీబీ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది.నిఇక వేలంలో అత్యంత ఉత్కంఠ రేపుతున్న బిడ్డింగ్ శ్రీలంక పేసర్ మతీషా పతిరానాపై కొనసాగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, రూ.2 కోట్ల బేస్ ప్రైజ్‌తో మొదలైన బిడ్ ఇప్పటికే రూ.16 కోట్లను దాటింది. దీంతో ఐపీఎల్ 2026 మినీ వేలం మరింత ఉ త్కంఠభరితంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com